# ఋత్విక్కులు



డబ్బు తీసుకుని యజ్ఞం చేయించే పండితుడిని ఋత్విక్కు అంటారు అని మా తాతయ్యగారు కాశీభట్ల వీర రాఘవయ్యగారు చెప్పారు.

ఒక యజ్ఞంలో ఋత్విజులు పదహారు మంది ఉంటారు అని కూడ చెప్పారు. ఈ పదహారు మంది పేర్లు ఇవిగో

- అచ్ఛావాకుడు
- అధర్వ్యుడు
- అగ్నీద్రుడు
- బ్రహ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- బ్రాహ్మణాచ్ఛంసుడు
- గ్రావస్తుడు
- హోత
- మైత్రావరుడు
- నేష్టుడు
- పోతుడు
- ప్రస్తోతుడు
- ప్రతి హర్తుడు
- ప్రతిపస్థాతుడు
- సుబ్రహ్మణ్యుడు
- ఉద్గాత
- ఉన్నేత

వీరు అందరూ లేనిదే యే యజ్ఞం అయినా పరిపూర్ణం కాదు అని చెప్తారు. ఇందులో కొంత మంది విశేష వివరాలు

**అధర్వ్యుడు** - యజుర్వేద సారాన్ని ఔపోశన పట్టిన పండితుడు
**హోత** - యజ్ఞాన్ని ఆటంకం లేకుండా కొనసాగించగల పండితుడు. ఋగ్వేదంలో మహా పండితుడుగా ఉండవలె అని శాస్త్రం చెపుతోంది
**బ్రహ్మ** - అధర్వ వేద పండితుడు. ఈయన యజ్ఞానికి ప్రధమ సాక్షిగా నిలుస్తాడు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ యజ్ఞాలు ముఖ్యంగా ఐదు రకాలు అని , ఇవి పంచ మహాయజ్ఞాలుగా పేర్కొనబడినాయి అని చెప్తారు.

దేవయజ్ఞ - ఈ యజ్ఞ విశేషం ఏమనగా దేవతలకు ఆహుతి అర్పించటం
పితృయజ్ఞ - పితృదేవతలకి తర్పణ చేయటం
భూతయజ్ఞ - సర్వ జంతుజాలానికి ఆహారం ఒసగటం
మనుష్యయజ్ఞ - సర్వ జనావళికి ఆహారం ఒసగటం
బ్రహ్మయజ్ఞ - వేదాలు వల్లిస్తూ మానవాళి సుఖసంతోషాల కొరకు చేసే యజ్ఞం

మన వేదాలలో 400 రకాల యజ్ఞాలు చెప్పబడినవి. అదర్రా పిల్లలూ మన యజ్ఞాలు, ఋత్విక్కుల విశేషాలు...

Keywords:
Rutvijulu, Rutvikku, rutvikkulu, accAvaakuDu, adharvuDu, agnidruDu, brahma, brAhmaNAcchAmsuDu, grAvasthuDu, hOta, maitrAvaruDu, nEshThuDu, pOtuDu prastOtuDu, prati hartuDu, pratipasthAtuDu, subrahmaNyuDu, udgAta, unnEta, dEva yagnam, manushya yagna, bhUta yagna, brahma yagna, pitru yagna



PDF created with pdfFactory trial version www.pdffactory.com